# నాగజ్యోతిని గెలిపిస్తే సమగ్రాభివృద్ధి



మాట్లాడుతున్న ప్రకాశ్‌రావు, చిత్రంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గోవింద్‌నాయక్

- వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే
- 80 సీట్లు గెలుస్తాం
- జల వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్‌రావు

ములుగు, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ) : ములుగు నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి నాగజ్యోతిని గెలిపిస్తే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్‌రావు అన్నారు. బుధవారం ఆయన బీఆర్‌ఎస్ భవన్‌లో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఓటమితో అధికార పార్టీ ఎమ్మెల్యే లేక ములుగులో అభివృద్ధి కుంటు పడిందన్నారు. అభ్యర్థి ఓడిపోయినా సీఎం కేసీఆర్ రాజకీయాలకతీతంగా నియోజకవర్గంలో సంక్షేమ పథకాలను అమలు చేయడంలో వెనుకాడ లేదన్నారు. సీఎంఆర్‌ఎఫ్, దళిత బంధు, గృహలక్ష్మి, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి వంటి పథకాలను నియోజకవర్గంలో నిరంతరాయంగా అందించారన్నారు. రాష్ట్రంలో 50శాతం కంటే ఎక్కువ యువత బీఆర్‌ఎస్‌తోనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగాలను అందించిందన్నారు. బీసీ బంధును నిరంతరం అమలు చేస్తూ విశ్వకర్మలకు త్వరలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. లక్షా 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, కొన్ని కారణాల వల్ల 40వేల ఉద్యోగాలు భర్తీ కాలేదన్నారు. ప్రజలను మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ 2లక్షల ఉద్యోగాలను ఇస్తామని యువతను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఏ రాష్ట్రంలోనైనా జనాభా నిష్పత్తిలో భాగంగా రెండు శాతం మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలు ఉంటాయన్న విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలన్నారు. దళితబంధు పథకం నిరంతర ప్రక్రియ అని, వచ్చే 5 సంవత్సరాలలో ప్రతి దళిత కుటుంబానికి పథకం వర్తించనున్నట్లు తెలిపారు. దళితులు ఆర్థికంగా పటిష్టమైతేనే అంటరానితనం దూరమై సామాజిక వివక్ష తొలగిపోతుందన్నారు. అందుకోసమే సీఎం కేసీఆర్ దూరదృష్టితో ఈ పథకాన్ని రూపొందించారన్నారు. గిరిజన బంధు సైతం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టబోతున్నారని తెలిపారు. అన్ని సర్వేలు బీఆర్‌ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తాయని తేల్చాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో 80సీట్లకు పైబడి బీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలుపొందబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ములుగు నియోజకవర్గ అభివృద్ధి బడే నాగజ్యోతితోనే సాధ్యమవుతుందన్నారు. బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, నాయకులు అజ్మీరా ధరమ్ సింగ్, దొడ్డిపెల్లి రఘుపతి, మహేశ్ ఉన్నారు.



బస్వరాజ్‌పల్లి ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న గండ్ర జ్యోతి

# బీఆర్‌ఎస్ పాలనలో ప్రజల అభ్యున్నతి

- మోటర్లకు మీటర్లన్న బీజేపీని తరిమి కొట్టాలి
- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

గణపురం, నవంబర్ 22 : బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు అభ్యున్నతి చెందారని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ గణపురం మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం చేశారు. మండలంలోని బస్వరాజ్‌పల్లి, వెంకటేశ్వర్లపల్లి గ్రామాల్లో ప్రసంగించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసినా అభివృద్ధి, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గండ్ర జ్యోతికి మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు రైతుబంధు, రైతుబీమా ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణే అని అన్నారు. రాష్ట్రం రాకముందు వచ్చిన తర్వాత పల్లెలు ఎలా ఉన్నాయో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. 40 ఏండ్ల క్రింత ఎస్సారెస్పీ కాల్వ తవ్వినా చుక్క నీరు రాని పరిస్థితిలో ఉన్న తెలంగాణ నేడు సీఎం కేసీఆర్ పాలనలో పుష్కలంగా సాగు నీరందుతుందన్నారు. మోటర్లకు మీటర్లు పెట్టాలన్నా బీజేపీని గ్రామాల్లోకి రాకుండా తరిమి కొట్టాలన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాలనలో భూపాలపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిదన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లక్ష్మీ నరసింహారావు, సొసైటీ చైర్మన్ పూర్ణచంద్రారెడ్డి, సర్పంచ్‌లు చెరుకు కుమారస్వామి, ఆకుదారి లక్ష్మీ సారయ్యా, నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

# మహిళా సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి

- కష్టాలు తెలిసిన నాగజ్యోతిని ఆదరించాలి
- ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి

ములుగు, నవంబర్ 22 (నమస్తేతెలంగాణ) : మహిళా సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం లీలా గార్డెన్‌లో ఎంపీపీ గండ్రకోట శ్రీదేవీ సుధీర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా ఆత్మీయ సమ్మేళనంలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మీ పథకం ములుగు జిల్లా నుంచి రూపుదిద్దుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. రైతుల బాధలు తెలిసిన కేసీఆర్ పంట పెట్టుబడి కోసం ఎకరానికి రూ.10వేలను రైతు బంధు ద్వారా అందిస్తున్నారన్నారు. అలాగే రైతు బీమా సైతం వర్తింపజేస్తున్నారన్నారు. ములుగును జిల్లా చేసి మున్సిపాలిటీగా మార్చి మెడికల్ కాలేజీ ఇచ్చిన అభివృద్ధి ప్రదాతను ప్రజలు ఆదరించాలని కోరారు. చిన్న నాటి నుంచి కష్టాలు తెలిసిన బడే నాగజ్యోతిని ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిపారని, మహిళలంతా ఆడబిడ్డగా ఆదరించి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాగజ్యోతికి ఉద్యమ నాయకుడు జన్మనిస్తే ఇప్పుడు మరో ఉద్యమ నాయకుడు ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందు ఉంచారని తెలియజేశారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సీతక్క ఇక్కడి ప్రజల బతుకులు మారుస్తానని చెప్పి కాంట్రాక్టుల పేరుతో రూ. కోట్లు సంపాదించిందన్నారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మకుండా బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో మహిళలంతా నాగజ్యోతికి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్, బీఆర్‌ఎస్ నాయకుడు అజ్మీరా ధరమ్‌సింగ్, బేతెల్లి గోపాల్ రెడ్డి, సూర్యనేని మురళీధర్‌రావు, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్యా, నాయకులు కోగిల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Mulugu Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Md. Nassema W/o Ebraheem Babakhan Resident of H.No. 9-216/2, Mulugu, Mulugu by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

House with open place bearing H.No. 9-216/3 to an extent of 485.00 Sq.yds or 404.68 Sq.mts ACC Roof covered with plinth area of 1343.00 Sq.fts assessment No. 2369 GP Code No. 213871 situated at Mulugu Village and Mandal of Mulugu District within the limits of Grampanchayath Mulugu village and SRO Mulugu is bounded by East: GP Road, West: Palle Prakruthi Vanam, North: Others Land, South: Others Land.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

# బీఆర్‌ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం

- పార్టీ మ్యానిఫెస్టో ప్రతుల పంపిణీ
- కారు గుర్తుకే ఓటేయ్యాలని వినతి
- పుట్ట మధును గెలిపించాలని వినతి

మహదేవపూర్, నవంబర్ 22 : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం జోష్‌గా కొనసాగుతున్నది. బుధవారం మండల కేంద్రం, గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలను వివరించారు. మ్యానిఫెస్టో ప్రతులను పంపిణీ చేసి కారు గుర్తుకే ఓటేసి మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ మోసపూరిత గ్యారెంటీలను ప్రజలను నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే చీకట్లే మిగులుతాయన్నారు. బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, సర్పంచ్ శ్రీపతిబాపు, కాటారం ఏఎంసీ చైర్ పర్సన్ మమత, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్, కేదారి గీత, ఓడేటి స్వప్న, సర్పంచ్‌లు లక్ష్మారెడ్డి, కిష్టయ్యా, మల్లక్క, చిన్నమల్లయ్యా, పోత వెంకటస్వామి, నాయకులు పెండ్యాల మనోహర్, అన్కారీ ప్రభాకర్, తడకల రమేశ్, అన్కారీ ప్రకాశ్, కలికోట దేవేందర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కే బాపురావు, అలీంఖాన్, పట్టణ అధ్యక్షుడు కే రాకేశ్, కిరణ్, లింగాల రామయ్యా, చనినారపు చందు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహదేవపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

**కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మవద్దు**

కాళేశ్వరం : అధికారం కోసం కాంగ్రెస్ చెప్పే మాయ మాటలు నమ్మవద్దని బీఆర్‌ఎస్ నాయకుడు వెన్నపురెడ్డి మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి కన్నెపల్లి గ్రామంలో గడపగడపకూ వెళ్లి బీఆర్‌ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకలు పోటు శ్రావణ్ రెడ్డి, తిరుపతి రెడ్డి,మల్లేశ్, అనంత రెడ్డి, సుకుమార్ రెడ్డి పాల్గొన్నారు.



కాళేశ్వరం : కన్నెపల్లిలో..

**మల్హర్‌లో..**

మల్హర్ : మండలంలోని తాడిచర్ల గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అభివృద్ధి సంక్షేమం పుట్ట మధూకర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ఎంపీటీసీ రావుల కల్పనా మొగిలి, నాయకుల కోట రవి, మల్క ప్రకాశ్, తాండ్రామర్క, మల్లేశ్, ఇందరాపు సది ఆధ్వర్యంలో మంగళవారం తాడిచర్లలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మెతుకు సమ్మయ్యా, ఆర్ని సత్యనారాయణ, రామిడి గట్టయ్యా, తాండ్రా సదానందం, ఇందరాపు ఎల్లయ్యా, మంథని సమ్మయ్యా, ఇందరాపు రజక్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మల్హర్ : తాడిచర్లలో ప్రచారం చేస్తున్న నాయకులు

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Bhupalapally Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Nemali Balakrishna S/o Laxminarayana Resident of Govindaraopet by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం వరంగల్, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయము-ములుగు, జిల్లా ప్రజా పరిషత్-ములుగు, మండల ప్రజా పరిషత్ మరియు మండలము గోవిందరావుపేట, రెవిన్యూ గ్రామము రంగాపూర్‌లోని, సర్వే నెం. 224/ఆ లోగల ఆస్తి విస్తీర్ణం: 423.45 చ.గ. దీనికి సరియగు విస్తీర్ణం: 354.05 చ.మీ.లు గల ఆస్తికి హద్దులు: తూర్పు: రాఘవపట్నంకు పోవు బి.టి. రోడ్డు, పడమర: దానము చేయువారి భూమి, ఉత్తరం: దానము చేయువారి భూమి, దక్షిణం: దానము చేయువారి భూమి

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117